సాక్షి 24|7
తూర్పుగోదావరి
మంగళవారం 3-4-2018
Tue, 03 April 2018
epaper.sakshi.com//c/27563911

# ఉత్తమ స్టూడెంట్ ప్రాజెక్టు బృందానికి అభినందన



**విద్యార్థులను అభినందిస్తున్న టీసీఎస్ వైస్ ప్రెసిడెంట్ రాజన్న, చిత్రంలో ప్లేస్‌మెంట్ ఆఫీసర్ చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు**

**బాలాజీచెరువు (కాకినాడ సిటీ):** జేఎన్‌టీయూకే 2016–17 బ్యాచ్ సీఎస్ఈ విద్యార్థులు రూపొందించిన 'అనాలిసిస్ ఆఫ్ లాగ్ డేటా యూజింగ్ స్పార్క్ స్ట్రీమింగ్ ఇన్ స్కాలా' అంశంపై రూపొందించిన ప్రాజెక్టు ఉత్తమ స్టూడెంట్ ప్రాజెక్టుగా ఎంపికైంది. ఈ ప్రాజెక్టు చేసిన విద్యార్థులు గుత్తా విజయకుమార్, రొంగల వెంకటసూర్యవివేక్, దండా చంద్రముఖీ, మూర్తి ప్రియాంకలకు హైదరాబాద్‌లో ప్రముఖ సాఫ్ట్‌వేర్ దిగ్గజం టీసీఎస్ సంస్థ వైస్ ప్రెసిడెంట్ వి.రాజన్న బంగారు పతకం, నగదు బహుమతిని జేఎన్‌టీయూ కాకినాడ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ సానబోయిన చంద్రశేఖర్ సమక్షంలో అందజేశారు. పెట్రోలియం ఇంజినీరింగ్ విద్యార్థి చోడవరపు నాగకళ్యాణికు ఉత్తమ విద్యార్థి అవార్డు అందజేశారు. ఈ విద్యార్థుల బృందాన్ని జేఎన్‌టీయూకే వీసీవీఎస్ఎస్ కుమార్, ప్రిన్సిపాల్ జీవీఆర్ ప్రసాద్‌రాజు సోమవారం అభినందించారు.

Tue, 03 April 2018
epaper.sakshi.com//c/27564023

## ఇద్దరికి డాక్టరేట్లు



జె.శ్రీనివాస్



ఆర్.శైలజ

**బాలాజీచెరువు:** డిజైన్ అండ్ డెవలప్‌మెంట్ ఆఫ్ కాగ్నిటివ్ మోడల్ ఫర్ కాన్షియస్‌నెస్ అండ్ కామన్ సెన్స్ థింకింగ్ ఫర్ సింథటిక్ ఏజెంట్స్ అంశంపై సిద్ధాంత వ్యాసం రచించిన బెంగళూరు డాక్టర్ బీఆర్‌అంబేద్కర్ ఇన్‌స్టిట్యూట్ సీఎస్ఈ అసోసియేట్ ప్రొఫెసర్ కేఆర్ శైలజకు సోమవారం డాక్టరేట్ ప్రకటించింది. ఈమె తన సిద్ధాంత వ్యాసం విశాఖపట్నం గాయత్రీ విద్యాపరిషత్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఈవీప్రసాద్, అంబేద్కర్ ఇన్‌స్టిట్యూట్ టెక్నాలజీ ఆర్‌పీఆర్‌సీ కార్యదర్శి డాక్టర్ ఎంవీవిజయ కుమార్ పర్యవేక్షణలో సమర్పించారు. ఏ స్టడీ ఆఫ్ ఎఫెక్ట్ ఆఫ్ అయిల్ అండ్ గ్యాస్ ఇండస్ట్రియల్ సాలిడ్ వేస్ట్ ఆన్ సీడ్ జెర్మినేషన్ అండ్ ప్లాంట్ గ్రోత్ ఆఫ్‌సోలనమ్ మెలోంగెన ఎల్ అంశంపై కర్నూల్ మైనింగ్ ఇండస్ట్రీ ఆఫీసర్ జె.శ్రీనివాస్‌కు డాక్టరేట్ ప్రకటించింది. ఈయన తన సిద్ధాంత వ్యాసం కాకినాడ ఎంఎస్ఎన్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏవీ పురుషోత్తం, నరసారావుపేట కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మురళీకృష్ణ పర్యవేక్షణలో సమర్పించారు.

Tue, 03 April 2018
epaper.sakshi.com//c/27563936